తెలుగు(ద్వితీయ భాష)

**TELUGU KEY**

**(code :007)**

**Time:3:Hrs**

**CLASS :X** Marks:80

విభాగము-'ఎ' **(Section-A)**

**I. కింది గద్యాంశాలను చదివి,ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి రాయండి.** **5×2=10**

ప్రశ్నలు: **A)**

**i)** ఏకీకృత భారతదేశం ఎవరి పాలనా ఫలితంగా ఏర్పడింది?

**B**) బ్రిటిష్

**ii)** థగ్గులను తుదముట్టించింది ఎవరు?

**A**) మేజర్ విలియం స్లీమర్

**iii)** భరత వర్షం అని దేనిని అంటారు?

**C**) భరతదేశం

**iv)** 1947 నాటికి అత్యధిక జనాభా గల దేశం ఏది?

**D**) చైనా

**v)** థగ్గులు అనగా?

**B**) వ్యవస్థీకృత నేరస్తుల ముఠా

లేదా **(OR)**

ప్రశ్నలు:

**B)**

**i)** కొంతమంది యువకులు దేని కారణంగా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నారు?

**B**) లోతైన అసంతృప్తి

**ii)** దేనిని అవలంబించడం పూర్తిగా అనుచితం?

**A**) విధ్వంసకర విధానాలు

**iii)** గాంధీజీ తన బోధనలను దేనికి వర్తింపజేశారు?

**A**) సామూహిక రాజకీయ చర్య

**iv)** స్వాతంత్ర్యం సముపార్జించుకునే మార్గం ఒకటుంటుందని ప్రబోధించిన వారు ఎవరు?

**C**) గాంధీజి

**v)** అప్పటి నాయకులలో కొందరి రాజకీయాలు ఎలా ఉండేవి?

**A**) బలహీనంగా

## విభాగము- 'బి' (Section-B)

2. కింద విషయాన్ని వివరిస్తూ మిత్రుడుకి లేఖ రాయండి. **1×5= 5**

కోనసీమ జిల్లా ముమ్మిడివరంకి చెందిన దినకర్ ముంబైలో ఉన్న తన మిత్రుడు నవదీప్‌కు జీవకారుణ్యం ప్రాధాన్యతను వివరిస్తున్నట్లుగా లేఖ రాయుము.

లేదా **(OR)**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ, ఋణమాఫీ చేయవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాయండి.

3. కింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం రాయండి. 1×8= 8

i) నేటి రాజకీయాలు యువతపాత్ర    ii) పండుగలు ప్రాముఖ్యత

iii) జనాభా సమస్య    iv) సాంకేతిక విద్య ఆవశ్యకత

## విభాగము- 'సి' (Section-C)

4. **సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 4×1= 4**

i) కర్మ ధారయము అనగా?

B) విశేషణ విశేష్యములతో కూడినది

ii) "అవ్విధంబు" - ఇది ఏ సంధి?

B) త్రికసంధి

iii) ప్రథమ మీది పరుషాలకు ఏవి బహుళంగా అవుతాయి?

D) గసడదవ

iv) పేర్వాదులు అనగా?

B) పేరు,చిగురు,తలిరు

v) ద్విరుక్తటకారము అనగా ఏమి?

C) ట కారం రెండు సార్లు పలకడం

5. ఛందస్సుకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 4×1= 4

దానముఁజేయనేరని యధార్మికు సంపదలుండి యుండినన్

i) పై పద్యపాదం ఏ వృత్తానికి చెందినది?

D) ఉత్పలమాల

www.careerindia.com

**ii)** **పై పద్యపాదంలో గల గణాలు ఏవి?**

**A**) భ, ర, న, భ, భ, ర, వ

**iii)** **పై పద్యపాదంలో యతి మైత్రి ఎన్నో అక్షరం?**

**D**) 10వ అక్షరం

**iv)** **పై పద్యపాదంలోని అక్షరాలెన్ని?**

**D**) 20 అక్షరాలు

**v)** పై పాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని

**B**) 6

6. కింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **2×1= 2**

**i)** ధనుర్బాణాలు పాణియందు కలవాడు – సమాస పదం ఏది?

**B**) ధనుర్బాణపాణి

**ii)** అర్ఘ్యపాద్యములు – ఏ సమాసం

**D**) ద్వంద్వ సమాసం

**iii)** ఉపమేయము పూర్వపదముగాను, ఉపమానము ఉత్తర పదముగాను ఉండి,ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్పినచో దానిని– అది ఏ సమాసం

**B**) రూపకం

**7.** కింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **2×1= 2**

**i)** ఉపమాన ఉపమేయములకు సాదృశ్యమును మనోహరంగా వర్ణించి చెప్పినచో - అది ఏ అలంకారం?

**D**) ఉపమాలంకారం

**ii)** పోగాలము దాపురించినవారు అరుంధతీ నక్షత్రాన్ని, మిత్రవాక్యాన్ని,దీపనిర్వాణగంధాన్ని,కనరు,వినరు,మూర్కొనరు.– ఇందు గల అలంకారం?

**A**) క్రమాలంకారం

**iii))** గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు పూలతో పాటు దారాన్ని గూడా సిగనెక్కిస్తారు - దీనిలోని అలంకారాన్ని గుర్తించండి.

**B**) అర్థాంతరన్యాసాలంకారం

**8. కింది జాతీయాలకు చెందిన ప్రశ్నలలో నాలుగు ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించండి.4×1=4**

**i)** స్వస్తివాచకం

**C**) విరమించడం

**ii)** కారాలు మిరియాలు నూరడం

**D**) మిక్కిలి కోపావేశాలను కలిగి ఉండడం

www.careerindia.com

CAREERINDIA

**iii)** కయ్యానికి కాలు దువ్వుట

**B)** తగాదాకు తయారగుట

**iv)** పగటికల

**A)** జరగని పని

**v)** గుండె గుభేలనడం

**C)** విపరీతమైన భయానికి లోను కావడం

**9. కింది సామెతలకు చెందిన ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించండి. 2×1= 2**

**i)** ఒక వ్యక్తితో మాట్లాడేటప్పుడు అతని మాటలను బట్టి మనోభావాన్ని అర్థం చేసుకునే సందర్భం.

**C)** ఆవులిస్తే పేగులు లెక్కపెట్టడం

**ii)** గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు

**B)** తప్పు చేసినవాడు భయపడుతుంటాడు

**iii)** మనం మాట్లాడే తీరు బాగుంటే అందరూ మనతో చక్కగా ఉంటారు.

**B)** నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది

10. **కింది పదాలకు సరైన పర్యాయ పదాలు రెండు ఎన్నుకొని రాయండి. 2×1= 2**

**i)** కూర్మము

**A)** తాబేలు, మంథరము

**ii)** గ్రామం

**A)** నగరము,పట్టణము

**iii)** పరివ్రాజకుడు

**A)** భిక్షువు,యతి

## విభాగము- 'డి' (Section-D)

11. **కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×2= 2**

**i)** మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా ? ఎందుకు ?

జ. మంథరుడు, " ధనములు నిత్యములు కావు, యౌవనము ఝరీవేగ తుల్యము. జీవితము బుద్బుదప్రాయము". అనే సత్యాన్ని తెలియజేశాడు.అంటే ధనము, యౌవనము అనేవి జీవితంలో శాశ్వతములు కావు. జీవితం నీటిబుడగ వంటిది. నీటిలో ప్రయాణించే నీటి బుడగ ఎప్పుడు పేలిపోతుందో తెలియదు.అంటే మన జీవిత ప్రయాణాలలో మనకు మరణం ఎప్పుడు సంభవిస్తుందో తెలియదు. కాబట్టి,ధనం,యౌవనము,ప్రాణాలు ఉన్నప్పుడే బుద్ధిమంతుడు అనేవాడు దానధర్మాలు చేయాలి. దానధర్మాలు చేయలేకపోవడం వల్ల తరువాత బాధపడి ప్రయోజనం లేదు. కాబట్టి మంథరుని మాటను నేను సమర్థిస్తాను.

www.careerindia.com

**ii)** "కాలం చాలా విలువైంది" ఎందుకు?

జ. కాలం ఎంతో విలువైంది. దాన్ని పాటిస్తే అసాధ్యములైన పనులను కూడా సాధించవచ్చు.కాలం విలువను గుర్తించకపోతే అగాధంలోనికి వెళ్ళవలసి వస్తుంది. ఏ వ్యక్తి అయినా కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే విజయాన్ని తప్పక సాధిస్తారు. కాలం విలువను గుర్తించకపోతే జీవితంలో ఎన్నింటినో కోల్పోవలసి వస్తుంది.కాలం విలువ తెలిసినవానికి ఏకాగ్రత లభిస్తుంది.పోరాట పటిమ వస్తుంది.కాలం విలువను తెలుసుకుంటూ, ఆకాలాన్ని సద్విని యోగం చేసుకుంటూ,కాలంతో పోటీ పడగల వ్యక్తులకేవిజయం తప్పక సిద్ధిస్తుంది. విజేతలెప్పుడూ కాలం వృథా చేయరు. కాలం విలువ తెలిసినవారు నిర్దిష్ట ప్రణాళికతో కృషి చేస్తారు.నిర్ణీత కాలపరిమితితో విజయం సాధిస్తారు.

**12. కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1×4= 4**

**i) వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధం ఎలాంటిది ?వారి మధ్య సంబంధాన్ని, అనురాగాన్ని మీ సొంతమాటల్లో వివరించండి.**

జ. వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధం తండ్రీ బిడ్డల సంబంధం వంటిది.గురుశిష్యుల మధ్య ఉన్న సంబంధం వంటిది.వృద్ధుని ఆశీస్సులు పొందటానికి వచ్చిన కుర్రవాడు నిలబడి ఉండటంలోనే వినయం కనబడుతుంది. అతడి వేషంలోను సంస్కారం ఉట్టిపడుతుంది. తన దగ్గరకు వచ్చి పాదాలకు నమస్కరిస్తున్న కుర్రవాడిని నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నాడు వృద్ధుడు. వృద్ధుని సాయంతో ఒక పేదబాలుడు విద్యాబుద్ధులు నేర్చుకొని పెద్దవాడయ్యాడు. అతడు వృద్ధుని యెడల చూపే కృతజ్ఞత మాటలకు అందనిది. గోరంతదీపం వెలుగులో కొండంత అయిన ఆ యువకుడు వినయాన్ని ప్రదర్శించడం సమంజసం.

**ii) "పల్లెటూర్లు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ రాయండి.**

జ. భారతదేశానికి పల్లెటూళ్ళు పట్టుకొమ్మలు. ప్రకృతి అందాలకు నిలయాలు. కలుషితంలేని వాతావరణానికి,ప్రశాంత వాతావరణానికి ప్రతీకలుగా మనముందు నిలుస్తాయి.పల్లెచుట్టూ పచ్చని పంటపొలాలు కనువిందు చేస్తాయి. పల్లెల్లోని చెరువులు, అందులోని కలువలు, చెరువు గట్ల వెంట ఉండే కొబ్బరిచెట్లు చూడముచ్చటగా ఉంటాయి.పల్లెలోని జానపద కళారూపాలు, పండుగల సంబరాలు, రుచికరమైన వంటకాలు, ఆటపాటలు స్వయంగా చూచి తీరవలసిందేగాని చెప్పనలవి కానివిగా ఉంటాయి. పల్లెలలో జాతరలు, గ్రామ దేవతలుగా ఉత్సవాలు గొప్పగా జరుగుతాయి.

పల్లె ప్రజల జీవనవిధానం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది.అందరు సమైక్యంగా ఉంటారు. కష్టసుఖాల్లో అందరు పాలుపంచుకుంటారు.పల్లెప్రజల మధ్యగల మానవీయ సంబంధాలు, ఆత్మీయతానురాగాలు, అందరి మనస్సును కట్టిపడేస్తాయి. వర్గవైషమ్యాలకు అతీతంగా పల్లె ప్రజలు నిలుస్తారు. పల్లెల్లో ప్రశాంత వాతావరణానికి ఆటంకాలు కలుగకుండా చూస్తారు. పల్లెల్లో జరిగే జాతరలు నగరవాసులను అలరిస్తాయి. ఇప్పటికీ విదేశాల్లో ఉద్యోగాలు

www.careerindia.com

చేసేవారు. పదవీ విరమణ తరువాత ప్రశాంతమైన పల్లెసీమల్లో నివసించడానికి ఇష్టపడుతున్నారు.ఈ పల్లెప్రజల అందాలను మరింతగా అభివృద్ధి చేయడానికి మనమంతా కృషిచేయాలి. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం రావాలి. అదే అందరికీ శ్రీరామరక్ష.

13. **కింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. 2×3= 6**

i) **అర్థపరిహీనునకు నిరంతరము ఖేదము సంభవించును.**

**పరిచయం**-ఈ వాక్యం పరవస్తు చిన్నయసూరి చే రచించబడిన 'నీతిచంద్రిక'లోని మిత్రలాభం నుండి గ్రహించబడిన ధన్యుడు అనే పాఠ్యభాగంలోనిది.

**సందర్భం** - ధనము కలవాడే బలవంతుడు. ధనం కలవాడే పండితుడు.ధనం అన్ని శుభాలకు మొదటి కారణం.ధనము లేకుండా జీవించడం ఎలా?అని చూడాకర్ణుడు పలికిన సందర్భంలో పలికిన వాక్యంమిది.

**వివరణ** - ఎలుక తన ధనాన్ని పోగొట్టుకొనే కదా మొదట్లో ఉన్నవేగం,బలం తగ్గిపోయి తమ జాతి పోలికను పొందిందని భావము.

ii) **ఊహలకూ,ఆలోచనలకూ లేని పరిమితులు పనిలో ఉన్నాయి.**

జ. **పరిచయం** - ఈ వాక్యం ఓల్గా,వసంత కన్నాబిరాన్,కల్పన కన్నాబిరాన్ సంపాదకత్వంలో వెలువడిన 'మాహిళావరణం' అనే గ్రంథం నుండి గ్రహింపబడిన 'మా ప్రయత్నం' అనే పాఠంలోనిది.

**సందర్భం** - స్త్రీలను సంపాదకులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నప్పుడు, వారు వివరిస్తున్న విషయాలు వింటుంటే ఎన్ని కష్టాలకు గురైయ్యారో తెలుస్తుంది.నిజంగా సామాన్య స్త్రీల జీవితం అసామాన్యం అనిపించింది.సమాజంలో అన్ని మార్పులకూ సమాయత్తమయ్యారనీ, ప్రేరణనిచ్చారని సంపాదకులు వివరించిన సందర్భంలోనిది.

**భావం** - స్త్రీలు ఇచ్చిన ప్రేరణ,ఉత్సాహంతో మేము ఈ గ్రంథ రచనకు పూనుకున్నారు.కానీ ఊహలకూ,ఆలోచనలకూ లేని పరిమితులు పనిలో ఎన్నో ఉన్నాయనీ రచయిత అభిప్రాయం.

iii) **కొత్త పరిచయాలు కలిగే కొద్ది పాతపరిచయాలు అడుగునపడిపోతూ ఉంటాయి.**

**పరిచయం** - ఈ వాక్యం బోయి భీమన్న చే రచించబడిన 'జానపదుని జాబు' అనే పాఠ్యభాగంలోనిది.

**సందర్భం** - మిత్రుడికి లేఖ రాయలేక పోవడానికి కారణం చెబుతూ కవి పలికిన సందర్భం లోనిదీ వాక్యం.

**వివరణ**- జానపదుడు పట్టణంలో ఉన్న తన మిత్రునికి జాబు రాస్తూ అన్న మాటలివి. కొత్తవారితో పరిచయాలు ఏర్పడుతుంటే పాతవారి పరిచయాలు అడుగున పడిపోతుంటాయి. ఇది మానవ సహజం.వచ్చే సంవత్సరం ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుతానో చదవనో తెలియడం లేదు.పల్లెటూరులో ఉంటే అక్కడ కొత్త పరిచయాలు పెరగవచ్చు.నిన్ను మర్చిపోవచ్చు.

www.careerindia.com

CAREERINDIA

**iv)** **మీరెక్కడున్నా,నేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.**

**పరిచయం** - ఈ వాక్యం పులికంటి కృష్ణారెడ్డి రచించిన 'కథావాహిని' నుండి స్వీకరించిన 'గోరంత దీపాలు' అనే పాఠంలోనిది.

**సందర్భం** - విద్యానగరాన్ని నడుపుతున్న వృద్ధుడు రైలుపెట్టెలో కనిపించిన ఓ అనాథ పిల్లవాడిని ఆదరించి ప్రయోజకుణ్ణి చేశాడు.ఆ కుర్రాడు వృద్ధుడుని చూడడానికి విద్యా నగరం వచ్చి,కృతజ్ఞతా భావంతో వృద్ధుణ్ణి ఎప్పుడూ మరచిపోను అని పలికిన సందర్భంలోనిది.

**భావం** - ఒక అనాథ అయిన తనను చేరదీసి,మంచి బతుకు చూపిన వృద్ధుడుకి కృతజ్ఞత చెప్పుకోవడానికి గుర్తుగా వృద్ధుడి కాళ్ళకు నమస్కరించే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తానని కుర్రవాడు అన్నాడని భావం.

14. **కింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయండి.** **1×7= 7**

**i)** **ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షన్నంబు భక్షింపఁగా**
**లేకున్నం గడు నంగలార్చెదవు మేలే ? లెస్స ! శాంతుండవే !**
**నీ కంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్**
**శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్ !**

**అన్వయక్రమం**- ఇప్డు,ఆ కంఠంబుగన్,మాధుకర,భిక్షా+అన్నంబు,భక్షింపన్,లేక+ ఉన్నన్, కడున్,అంగలార్చెదవు,మేలు+ఏ,లెస్స,శాంతుండవు+ఏ,కటకటా,నీవార ముష్టించుల్,శాక+ ఆహారులున్,కంద భోజులు,శిల+ఉంఛ ప్రక్రముల్,తాపసుల్,నీ కంటెన్,మతిహీనులు+ఏ.

**ప్రతిపదార్థములు**

| | | |
|---|---|---|
| ఇప్డు | = | ఇపుడు |
| ఆకంఠంబుగ | = | గొంతుదాకా |
| మాధుకరభిక్ష + అన్నంబు | = | ఇల్లిల్లు తిరిగి సేకరించుకున్న భిక్షాన్నము |
| భక్షింపగా | = | తినుటకు |
| లేక+ఉన్నన్ | = | లేకపోవుటచే |
| కడున్ | = | మిక్కిలి |
| అంగలార్చెదవు | = | దుఃఖించుచున్నావు |
| మేలు+ఏ | = | ఇది నీకు మంచిదా |
| లెస్స | = | బాగున్నది |
| శాంతుడవే | = | (వ్యంగ్యంగా) మంచి శాంతస్వభావం కలవాడివే |
| కటకటా | = | అయ్యయ్యో |
| నీ వార ముష్టింపచుల్ | = | పిడికెడు ధాన్యపు గింజలతో కాలం వెళ్ళబుచ్చేవారు |
| శాఖ+ఆహారులు | = | కాయగూరలు తినేవారు |

www.careerindia.com

కందభోజులు = కందమూలాలు (దుంపలు) భుజించేవారు

శిల+ ఉంఛప్రక్రముల్ = పొలాల్లో కంకుల నుండి రాలిన గింజలను ఏరుకుని తిని బ్రతికేవారు, రోళ్ళ వద్ద చెదిరిపడ్డ బియ్యపు గింజలను ఏరుకుని జీవనం సాగించేవాళ్ళు

తాపముల్ = తపస్సు చేసుకునేవారు

నీకంటెన్ = నీ కన్నా

మతిహీనులే = తెలివి తక్కువ వాళ్ళా ?

**భావం** - ఇప్పుడు గొంతుదాకా తినడానికి భిక్ష దొరకలేదని ఇంతగా చిందులు వేసున్నావు కదా! ఇది నీకు మంచిదా?బాగున్నది.నిజంగా నీవు శాంతశ్వభావుడువా?పిడికెడు వరి గింజలతో కాలం వెళ్ళ బుచ్చేవారు,శాఖాహారంతో,దుంపలతో సరిపెట్టుకునేవారు, దుంపలు తిని బతిరేవారు,రోళ్ళవద్ద బియ్యం ఏరుకొని జీవనం సాగించేవారు,మునులు నీకంటే తెలివి తక్కువ వారా?

**ii)** **తనదేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్**
**తనదేహాత్మల నెత్తఱంగున సదాతానట్లు ప్రేమించి, త**
**ద్ఘనతా వ్యాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయగా**
**అనువౌబుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !**

**అన్వయక్రమం**-భక్త చింతామణీ,దేవా,తానున్,తన,దేహ+ ఆత్మలన్,సదా,ఏ + తెఱంగున్, అట్లు,తన,దేశంబున్,స్వభాషన్,నైజ మతమున్,అస్మత్,సత్+ఆచారముల్,ప్రేమించి,తత్, ఘనతా,అవాప్తికిన్,సాధనంబులు+ అగు,సత్+కార్యమ్ములన్,చేయన్+కా,అనువు+ఔ,బుద్ధి, ప్రజకున్,ఒసంగుము+ఈ.

భక్త చింతామణీ = భక్తుల కోరికలు తీర్చువాడా !

దేవా = ఓ దయామయుడవైన దేవా !

తన = తన యొక్క

దేహ+ ఆత్మలన్ = కాయము , ఆత్మలను

ఏ + తెఱంగున్

ఎత్తెఱంగున్ = ఏ రీతిగా ప్రేమిస్తారో అదేవిధంగా

అట్లు = అదే విధముగా

తనదేశంబు = తన మాతృ దేశాన్ని

స్వభాష = తన మాతృ భాషను

నైజమతమున్ = తన మతాన్ని

అస్మత్ = తనయొక్క

సత్+ ఆచారముల్

సదాచారముల్ = మంచి ఆచారములయందు

CAREERINDIA

| | |
|---|---|
| సదా | = ఎల్లప్పుడు |
| తాన్ | = తాను |
| ప్రేమించి | = అభిమానం చూపి |
| తత్+ఘనతావ్యాప్తికి | |
| తద్ఘనతావ్యాప్తికి | = ఆ దేశం యొక్క గొప్పతనానికి |
| సాధనంబులు +అగు | = సాధనములైన |
| సత్కార్యమ్ములన్ | = మంచి పనులను |
| చేయగాన్+అను | = చేయవలెననెడి |
| బుద్ధిన్ | = జ్ఞానమును |
| ప్రజకు | = జనులకు |
| ఒసంగుమీ | = ప్రసాదించుమా ! |

భావం - భక్తుల పాలిట చింతామణియైన ఓస్వామి! ఎవరైనా తన శరీరాన్ని,ఆత్మను ఎట్లా అభిమానిస్తాడో,అలాగే తన దేశాన్ని,తన భాషను, తన మతాన్ని, ఆచారాన్ని కూడా అభిమానించేటట్లు, వాటి ఔన్నత్యానికి మంచి పనులను చేసేటట్లు తగిన బుద్ధిని ప్రజలకు ప్రసాదించు.

**15.** **కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** 1×4= 4

**i)** **"శివాజీ ఆదర్శం"లోని గొప్పతనాన్ని సొంతమాటల్లో రాయండి.**

జాతి జీవన విధానంలో భారతీయ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. భారతీయ సంస్కృతి స్త్రీలకు సమున్నతమైన స్థానం ఇచ్చింది.పరస్త్రీలను తల్లులుగా భావించాలనే ఉత్తమ సంస్కారవంతమైన గుణాన్ని శివాజీ అలవరుచుకున్నాడు.యవనకాంతను గౌరవించే విషయం శివాజీ జీవితంలోని మాతృభావనకు అద్దం పడుతుంది. స్త్రీలు భారతీయ సంస్కృతికి ప్రతిబింబం వంటివారని తలచాడు. ఇటువంటి ఆదర్శం ప్రజలందరికి ఉత్తమ ఆదర్శంగా నిలుస్తుంది. అతని జీవన విధానంలోనే దేశప్రజలంతా నడవాలి. అప్పుడే మన సంస్కృతికి గౌరవం.త్రిమూర్తులను ( బ్రహ్మవిష్ణుమహేశ్వరులు) తన పాతివ్రత్యంతో చంటిబిడ్డలుగా చేసి వారికి జోలపాడిన మహనీయురాలు (అనసూయ), యమధర్మరాజు పాశాన్ని ఎదిరించి తన భర్త ప్రాణాన్ని రక్షించుకున్న పావన చరిత(సావిత్రి), భగభగ మండే అగ్ని గుండంలో కూడా పూలరాసిలో తిరిగి నట్టు తిరుగాడి బయటకు వచ్చిన పతివ్రత (సీత),భర్తకోసం సూర్య భగవానుని ఉదయించకుండా నిలిపిన పుణ్యస్త్రీ (సుమతి), ఇలా భారతీయ స్త్రీలు ఎందరో తమ పాతివ్రత్యంతో పుట్టినింటికీ, మెట్టినింటికీ కీర్తిని పెంచిన వారు ఉన్నారు.వారు భారతదేశానికి అదృష్టకల్పలతలు.'' అని కీర్తించాడు. స్త్రీలను అవమానించినవారు వంశంతో సహా నాశనమయ్యారని వివరించారు.

**ii)** **మాణిక్యవీణ కవిత్వసారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.**

జ. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా మంత్రాలకు చింతకాయలూ రాలవు, పద్యాలు



www.careerindia.com

పాడుతూ కూర్చుంటే బాధలూ దూరం కావు. సామాజిక అసమానతలు కడుపులోని పుండులా కలవరపెడుతుంటే కేవలం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించడం వలన ఒరిగేదేమిఉండదు. సామాజికంగా కూడా అభివృద్ధి చెందాలని అనేది కవి భావన.

మనిషి పుట్టుకతోనే ఆరాధకుడు.ప్రకృతిపై పట్టుసాధించడానికి ప్రయత్నించాడు.ప్రకృతి అందాలను ఆస్వాదించాడు,అనుకరించాడు.ప్రకృతితో మమేకమయ్యాడు. ఆది మానవుడు గుర్రాల, జింకల బొమ్మలను గోడలపై గీశాడు. ఆనాడే తన పాటతో ఎండిన మోడులను చిగురింపచేసాడు. కాలికి గజ్జెకట్టి చిందులు వేశాడు.పిచ్చిగా అరవటమే కాదు చక్కని స్వరాలతో గానాలాపన చేశాడు. మానవుడు ప్రకృతి ఒడిలో ఆడుకుంటూనే కళలను జీవితంలో అంతర్భాగం చేసుకున్నాడు.

చరిత్రలో మానవ ప్రగతికి నాంది పలికిన చక్రం కనుగొన్న రోజు ఎంతముఖ్యమో, భావవ్యాప్తికి కారణమైన లిపిని కనుగొన్న రోజు అంతే ముఖ్యం.నాగరికతకు తొలిమెట్టయిన నిప్పును కనుగొన్నరోజు ఎంత ముఖ్యమో, నాట్య సృష్టి జరిగిన రోజూ అంతే ముఖ్యం.

కళాసృష్టి,శాస్త్రవిజ్ఞానం రెండూ ముఖ్యమే అని కవి భావన.మానవ చరిత్రలో మాటలు నేర్చిన రోజు,మాటలతో పాటలు అల్లుకున్న రోజు, పంట పండించుకున్న రోజు, కళ ఆవిష్కరణ జరిగిన రోజూ, అన్నీ గొప్ప రోజులే. కళలూ, కవితలూ , జ్ఞానం - విజ్ఞానం కలగలిసి పెనవేసుకుని పోయి మానవ జీవితాన్ని ప్రభావితం చేశాయి.మానవ జీవన మహాప్రస్థానానికి కళలూ-కవితలూ, జ్ఞాన-విజ్ఞానాలు రెండూ రెండు కళ్ళవంటివి.మనిషి వాటితో నడుస్తూనే వాటిని నడిపించాడు. అవి నేలనుండి నింగికి ఎగసిన మనిషిని చిరంజీవిగా చేశాయి.

**16.** కింది వానిలో రెండింటికి సందర్భసహిత వాక్యాలు రాయండి. 2×3= 6

**i)** **ఝరీతరంగఘట లెల్లెడల నుప్పరంబు లెగసి**

**పరిచయం** - ఈ వాక్యం అయ్యలరాజు రామభద్రుడు రచించిన రామాభ్యుదయం ఆరవ అశ్వాసం నుండి గ్రహించిన 'సముద్ర లంఘనం' పాఠంలోనిది.

**సందర్భం** - హనుమంతుడు సీతను వెతకడానికి దక్షిణ దిక్కుగా మహేంద్రగిరి నుండి సముద్రం దాటడానికి సంసిద్ధుడైన సందర్భంలోనిది.

**వివరణ** - హనుమంతుని బలానికి కొండ శిఖరాలు కదిలిపోయి పైనుండి ప్రవహిస్తున్న సెలయేళ్ళ తరంగాలు ఆకాశాన్నంటి అక్కడంతా తడిపివేశాయి.సీతాన్వేషణలో అలసిపోతున్న వానరులందరికీ మనసులు చల్లబరచి దాహం తీర్చాయి.

**ii)** **తప్పటడుగులుమాని తాండవం చేసిననాడు అంతే శుభ దినం.**

**పరిచయం** - ఈ వాక్యం విద్వాన్ విశ్వం రచించిన 'మాణిక్యవీణ' అనే పాఠంలోనిది.

**సందర్భం** - మనిషి చక్రాన్ని కనుగోన్నరోజు ఎంత ముఖ్యమైనదో,చకచకా నాలుగు గీతలు గీసి లిపిని కనుగొన్న రోజూ అంతే గొప్పదని కవి వివరించాడు.

www.careerindia.com

CAREERINDIA

అంతేకాదు చక్రం మానవ చలనానికి దోహదం చేసింది.లిపి
భావ సంచలనానికి వేదికైందని కవి వివరించిన సందర్భంలోనిది.
**భావం** - మనిషి నిప్పును కనుక్కొన్న రోజు ఎంత గొప్పదో,తప్పటడుగుల చిందుల నుండి ఉన్నత నృత్యాలు చేసిన రోజూ అంతే గొప్పదని కవి వివరించాడని భావం.

**iii) మూడు తరములు వెడల వలయుఁబంచ జనులకుఁగాశీకాపట్టణమున**

**పరిచయం** - ఈ వాక్యం శ్రీనాథుడు రచించిన 'కాశీ ఖండం' ఎడవ అశ్వాసం నుండి గ్రహించబడిన 'భిక్ష' అనే పాఠంలోనిది.

**సందర్భం** - వేదవ్యాసుడు కాశీనగరంలో తన శిష్యులతో కలసి భిక్షాటనం చేసేవాడు. శిష్యులు తాను వేరువేరుగా తెచ్చిన భిక్షలో కొంత అతిథులకు సమర్పించి మిగిలింది వారు భుజించేవారు.ఒకటి,రెండు రోజులు కాశీ విశ్వనాథుని మాయవల్ల ఏ ఇల్లాలు కూడా భిక్ష పెట్టలేదు.దానితో వ్యాసునికి కోపం వచ్చి భిక్షా పాత్రను నడివీధిలో విసిరికొట్టి కాశీనగర ప్రజలను శపించబోయిన సందర్భంలోనిది.

**భావం** - ' ఈ కాశీనగరంలో నివసించే మనుష్యులు మూడు తరాలదాకా ధనం, విద్య,మోక్షం లేకుండుగాక" అని వ్యాసుడు శపించబోయాడని భావం.

**iv నీ యెడ దొసంగుల్లేమి భావించితిన్.**

**కవి పరిచయం-** ఈ వాక్యం డా.గడియారం వేంకటశేష శాస్త్రి గారు రచించిన 'శ్రీ శివభారతము' తృతియాశ్వాశములోనిది. మాతృభావన పాఠ్యభాగంలోనిది.

**సందర్భం** - శివాజీ సొందేవుని వైపు తిరిగి స్త్రీలు పూజింపదగినవారు.వారికి ఏ అవమానము చేయకూడదు.ఇది నా ఆదర్శం. నా సైన్యాధ్యక్షులు అందరూ ఈ ఆజ్ఞను తప్పనిసరిగా ఆచరించాలని తెలిపిన సందర్భంలోనిది.

భావం - నీ ఉద్దేశం చూసి,లోపంలేదని తలచి నీ తప్పేమీ లేదని భావించానని శివాజీ తెలిపెనని భావం.

**17. కింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానం రాయండి** 2×4= 8

**i) రామలక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెలపండి.**

జ. దశరథ పుత్రులు రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు, వేదశాస్త్రాలు, ధనుర్విద్యలు నేర్చారు. లక్ష్మణుడు రాముడికి బహిఃప్రాణం. తన కుమారులకు దశరథుడు వివాహం చేద్దామనుకుంటున్నాడు. ఆ సమయంలో విశ్వామిత్రుడు దశరథుని దగ్గరకు వచ్చాడు. ఆ ఋషిచెప్పిన కార్యాన్ని చేస్తానన్నాడు దశరథుడు. విశ్వామిత్రుడు తన యజ్ఞానికి రాక్షసులు విఘ్నం కలుగ జేస్తున్నారనీ,యజ్ఞం చేసేటప్పుడు తాను శపించకూడదనీ, యజ్ఞరక్షణకు శ్రీరాముణ్ణితన తో పదిరోజులు పంపమనీ దశరథుని కోరాడు. దశరథుడు మహర్షితో రాముడికి ఇంకా 16ఏళ్ళునిండలేదని రాముడికి యుద్ధం తెలియదనీ,రాముణ్ణి విడిచి తాను ఉండలేననీ,తానే యజ్ఞరక్షణకు వస్తాననీచెప్పాడు.తన యజ్ఞానికి రావణుని ఆజ్ఞపై మారీచ సుబాహులు విఘ్నాలు కల్గిస్తున్నారని

www.careerindia.com

విశ్వామిత్రుడు చెప్పాడు.అప్పుడు దశరథుడు రాముణ్ణి పంపనని చెప్పగా,విశ్వామిత్రునికి కోపం వచ్చింది. వశిష్ట మహర్షి దశరథునికి నచ్చచెప్పి,రామలక్ష్మణుల్నివిశ్వామిత్రుని వెంట పంపాడు.

విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు 'బల','అతిబల' అనే విద్యలుఉపదేశించాడు. ఆ విద్యల మహిమవల్ల అలసట, ఆకలిదప్పులు ఉండవు. రాముడు విశ్వామిత్రునికి గురుసేవ చేశాడు. రామలక్ష్మణులు మహర్షితో 'మలద', 'కరూశ' గ్రామాలకు చేరారు. అక్కడ తాటక అనే యక్షిణి విధ్వంసం చేసేది. ఆమె కొడుకు మారీచుడు జనపదాలను అతలాకుతలం చేసేవాడు. తాటకను చంపమని విశ్వామిత్రుడు రామునికి చెప్పాడు.

రాముడు వాడియైన బాణాలతో తాటక బాహులను ఖండించాడు. లక్ష్మణుడు తాటక ముక్కుచెవులు కోశాడు. రాముడు శబ్దవేధి విద్యతో,బాణం వేసి తాటకను చంపాడు.విశ్వామిత్రమహర్షి సంతోషించి, అనేక దివ్యాస్త్రాలను రాముడికి అనుగ్రహించాడు.

విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో తన సిద్ధాశ్రమం చేరి,యజ్ఞదీక్ష చేపట్టాడు.ఆ యజ్ఞం, ఆరురోజులు.రామలక్ష్మణులు యజ్ఞాన్ని జాగ్రత్తగా రక్షిస్తున్నారు. ఇంతలో మారీచ సుబాహులుఅనేరాక్షసులు,యజ్ఞకుండంలో రక్తం కురిపించాడు.మారీచుడిపై రాముడు'శీతేషువు'అనే మానవాస్త్రాన్నివేసాడు. మారీచుడు సముద్రంలో పడ్డాడు. రాముడు ఆగ్నేయాస్త్రంతో సుబాహుణ్ణి చంపాడు. మిగిలిన వారిని, 'వాయవ్యాస్త్రం'తో రామలక్ష్మణులు తరిమారు. మహర్షి యజ్ఞం పూర్తయ్యింది.

**ii) హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతను చూసి మాట్లాడిన విధానాన్ని వివరించండి.**

జ. హనుమంతుడు దేవతలకు నమస్కరించాడు. తన శరీరాన్ని పెంచాడు. పెద్ద ధ్వని చేస్తూ, చేతులను నడుంమీద ఉంచి,తోకను విదిల్చాడు.సీతను చూసి వస్తానని, అంతరిక్షంలోకి ఎగిరాడు.హనుమ సముద్రంపై వెళుతుండగా, సముద్రుడు హనుమకు సాయం చేద్దామని తనలో దాగిన మైనాకుణ్ణి పైకి రమ్మన్నాడు.హనుమ ఆగిరి శిఖరాలపై విశ్రాంతితీసుకుంటాడని సాగరుడు అనుకున్నాడు.పైకిలేచిన మైనాకుణ్ణిచూసి తనకు అడ్డంగా ఉన్నాడని,హనుమ తన వక్షఃస్థలంతో నెట్టివేశాడు.మైనాకుడు మనిషి రూపంలో గిరి శిఖరంపై నిలిచి, సముద్రుడి కోరికను హనుమకు తెలిపాడు.హనుమ తనకు మధ్యలోఆగడం కుదరదని,మైనాకుని చేతితో తాకి ముందుకు సాగాడు. హనుమను పరీక్షించాలని 'సురస' అనే నాగమాత యత్నించి హనుమ సూక్ష్మబుద్ధిని మెచ్చుకుంది. 'సింహిక' అనే రాక్షసి హనుమను మింగాలని చూసి,తానే హనుమ చేతిలో మరణించింది. హనుమలంకను చూసాడు.రాత్రి కాగానే పిల్లి ప్రమాణంలో తన శరీరాన్ని తగ్గించుకొని,లంకలో ప్రవేశించాడు.లంకాధిదేవత (లంకిణి)లంకలోకి వెళ్ళడానికి హనుమంతుని అడ్డగించింది. హనుమ లంకను చూసి వస్తానన్నాడు.లంకిణి హనుమను అరచేతితో కొట్టింది.హనుమ లంకిణిని ఒక్క దెబ్బవేశాడు.లంకిణి కూలిపోయింది.వానరుడు వచ్చి లంకిణిని జయించినపుడు రాక్షసులకు కీడు కల్గుతుందని బ్రహ్మ చెప్పాడని హనుమకు లంకిణి చెప్పింది.హనుమనులంకలోకి వెళ్ళమంది.హనుమ ప్రాకారంనుంచి లంకలోకి దూకాడు. లంకలో ఎడమ పాదం పెట్టాడు. హనుమ లంకలో రాక్షస భవనాలన్నీ వెదికాడు. రావణుని భార్య మండోదరిని చూసి సీత అని భ్రమపడ్డాడు. తరువాత ఆమె సీత కాదని నిశ్చయించుకున్నాడు.చివరికి సీత చనిపోయి

www.careerindia.com

ఉంటుందని అనుకున్నాడు. హనుమ తాను కూడా మరణిద్దాం అనుకున్నాడు.చివరకు బ్రతికి ఉంటే శుభాలు పొందవచ్చుననుకున్నాడు.హనుమ అశోకవనంలోకి వెళ్ళాడు. సీతారాములకు మనస్సులో నమస్కరించాడు. హనుమ ఆ వనంలో శింశుపా వృక్షం ఎక్కాడు. దానికింద మలిన వస్త్రాలు ధరించిన ఒక స్త్రీని చూశాడు. ఆమె సీత అయిఉంటుందని నిశ్చయించుకున్నాడు.హనుమ చెట్టు మీదే ఉన్నాడు.తెల్లవారుతోంది.రావణుడు వచ్చి సీత మనస్సును మార్చబోయాడు.సీత లొంగలేదురావణుడు సీతకు రెండు నెలల గడువు యిచ్చి, సీతను తన దారికి తెమ్మని రాక్షస స్రీలకు చెప్పాడు.రావణుడు వెళ్ళిపొయాక,రాక్షస స్త్రీలు సీత మనస్సు మార్చడానికి యత్నించారు. సీత రాముడిని విడిచి ఉండలేక చనిపోదామనుకుంది. విభీషణుడి కూతురు త్రిజట నిద్ర నుండిలేచింది. త్రిజట తనకు కల వచ్చిందనీ ఆ కలలో వేయి హంసలు పల్లకిలో రాముడూ,సీత తెల్లనిపర్వతంపై కనపడ్డారని,రావణుడు నూనె పూసిన శరీరంతో నేలపై పడి ఉన్నాడని లంక చిన్నాభిన్నం అయ్యిందని,రాముడికి జయం కల్గుతుందని చెప్పింది. సీతకు శుభశకునాలు కనపడ్డాయి.హనుమంతుడు రామ కథను గానం చేశాడు. సీత చెట్టు మీద హనుమను చూసి ఆశ్చర్యపడింది.హనుమ చెట్టుదిగి, ఆ స్త్రీని "నీ వెవరవు? నీవు సీతవైతే నీకు శుభం అవుతుంది" అన్నాడు.తన పేరు సీత అని, ఆ స్త్రీ చెప్పింది.హనుమ తాను శ్రీరామ దూతననిచెప్పాడు. హనుమను చూసి సీత మొదట రాక్షసుడు అనుకుంది.రామదూత వైతే రామునిగురించి చెప్పు అన్నది.హనుమ రాముని రూపాన్ని వర్ణించాడు.
రాముడిచ్చిన అంగుళీయకాన్ని సీత గుర్తుగా ఇచ్చాడు.

రాముణ్ణి త్వరగా లంకకు తీసుకురమ్మని హనుమకు సీతమ్మ చెప్పింది. వెంటనే సీతను రాముని వద్దకు తీసుకు వెళతానని, తన వీపుపై కూర్చోమనీ, హనుమ చెప్పాడు.అందుకు సీత నిరాకరించింది.తాను పరపురుషుడుని తాకనని,రాముడు రావణుడిని చంపి నన్ను తీసుకు వెళ్ళడం ధర్మం అనీ చెప్పింది.హనుమంతుడు రాముడు గుర్తించే ఆనవాలును ఇమ్మని సీతను అడిగాడు. సీత కాకసురుని కథను చెప్పింది.ఆమె తన దివ్య చూడామణిని హనుమకు ఇచ్చింది. ఈ విధంగా హనుమ లంకలో సీతను కలిసి వెళ్ళాడు.

**iii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.**

జ. వాలి సుగ్రీవులు అన్నదమ్ములు. వాలి మహాబలశాలి. తండ్రి తరువాత'కిష్కింధ' కు వాలి రాజు అయ్యాడు.మాయావి రాక్షసుడికీ,వాలికి విరోధం వుంది. మాయావి వాలిని యుద్ధానికి పిలిచాడు.వాలిసుగ్రీవులు మాయావి వెంటబడ్డారు. మాయావి గుహలో ప్రవేశించాడు.వాలి సుగ్రీవుడిని బిలద్వారం దగ్గర వుండమని చెప్పి తాను బిలంలోకి వెళ్ళి మాయావితో సంవత్సర కాలం పోరాడాడు.ఆగుహలోంచిరక్తం బయటకు వచ్చింది.గుహలోపల రాక్షడువి,వాలివి అరుపులువినబడ్డాయి.సుగ్రీవుడు వాలి చనిపోయాడని భావించి రాక్షసుడు బయటకురాకుండా గుహ ద్వారం మూసి వేసి కిష్కింధకు వచ్చాడు. మంత్రులు సుగ్రీవుని కిష్కింధకు రాజును చేశారు.తర్వాత వాలి వచ్చి సుగ్రీవుడు రాజుగా వున్నందున్న కోపించి సుగ్రీవుడ్ని రాజ్య భ్రష్టుడిని చేసి సుగ్రీవుని భార్య రుమను తాను అపహరించాడు.

సుగ్రీవుడు ప్రాణభీతితో పారిపోయి భూ మండలం అంతా తిరిగి ఋష్యమూక పర్వతం చేరుకున్నాడు. మతంగముని శాపం వల్ల ఆపర్వతానికి రాలేదు.ఋష్యమూకంపై కాలు పెడితే మరణిస్తాడని మహర్షి శపించాడు.

రామలక్ష్మణులు సీతాదేవిని వెతుకుతూ ఋష్యమూక పర్వత సమీపానికి వచ్చారు. ధనుర్బాణాలు ధరించిన రామలక్ష్మణులను చూసి వారు వాలి పంపితే తననుచంపడానికి వచ్చారని అనుకున్నాడు. హనుమంతుడు సుగ్రీవుని మంత్రి. హనుమ రామలక్ష్మణులను కలిసి సుగ్రీవుని వృత్తాంతాన్ని వారికి చెప్పాడు. లక్ష్మణుడు సీతాపహరణం గురించి చెప్పాడు. హనుమ, రామలక్ష్మణులకు,సుగ్రీవునికి మైత్రిని చేకూర్చాడు. వాలిని చంపుతానని రాముడు మాట ఇచ్చాడు.వానరులను పంపి సీతను వెతికిస్తానని సుగ్రీవుడు మాట ఇచ్చాడు.రాముని మాటపై సుగ్రీవుడు వాలిని యుద్ధానికి పిల్చి ఓడిపోయాడు. వాలి సుగ్రీవులు ఒకే పోలిక అందువల్ల రాముడు సుగ్రీవునిమెడలో "నాగ కేసరపు లత"ను వేయించాడు. ఓడిపోయిన సుగ్రీవుడు వాలిని మరలా యుద్ధానికి పిల్చాడు.రాముడు విషసర్పం వంటి బాణాన్ని వాలిపై వేశాడు.వాలి తన మెడలోని సువర్ణ మాలనుసుగ్రీవునికి ఇచ్చాడు. తార అంగదుల బాధ్యతను సుగ్రీవునికి అప్పగించి వాలి మరణించాడు.

**iv) రావణుని చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెలపండి.**

జ. మాతలి సూచనతో శ్రీరాముడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు. రావణ సంహారం జరిగింది. రాముడి ఆదేశం మేరకు విభీషణుడు తన అన్న రావణునికి ఉత్తర క్రియలు నిర్వహించాడు. రాముని ఆజ్ఞప్రకారం లక్ష్మణుడు విభీషణుడిని లంకారాజుగా పట్టాభిషేకం చేశాడు. హనుమ సీతమ్మకు రావణసంహారం గురించి చెప్పాడు. సీతను బాధించిన స్త్రీలను చంపుతానన్న హనుమను, సీతమ్మ వారించింది.విభీషణుడు సీతను పల్లకిలో రాముడు వద్దకు తీసుకువచ్చాడు. సీత భర్తను చేరుకుంది.రాముడు సీతలో తన వంశ ప్రతిష్ఠను నిలుపుకోడానికి రావణుడి చెర నుండి సీతను విడిపించాననీ, సీతపరుల పంచన ఉన్నందువల్ల తనకు ఆమెపైసందేహం ఉందనీ, ఆమె ఇష్టం వచ్చినచోటుకు వెళ్ళవచ్చునని అన్నాడు.శ్రీరాముని మాటలు సీతకు బాణాల్లా గుచ్చుకున్నాయి. రాముడికి తనపై విశ్వాసం కల్గించడానికి 'అగ్నిప్రవేశం' ఒక్కటే దిక్కని సీత భావించింది.లక్ష్మణుడు చితిని సిద్ధం చేశాడు. సీత అగ్ని ప్రవేశం చేసింది.

అగ్ని దేవుడు సీతను స్వయంగా తీసుకువచ్చి ఆమెను స్వీకరించమని రాముని కోరాడు.సీత శీలాన్ని ముల్లోకాలకూ చాటడానికే, సీత అగ్ని ప్రవేశం చేస్తున్నప్పటికీ, తాను ఊరుకున్నానన్నాడు.సీతను రాముడు స్వీకరించాడు.శివుడు రాముని ప్రశంసించాడు.ఇంద్రుడు చనిపోయిన వానరులను బ్రతికించాడు.విభీషణుడు రాముడిని మరికొంత కాలం లంకలో ఉండమన్నాడు.కాని భరతుని కోసం రాముడు పుష్పకవిమానంలో అయోధ్యకు బయలుదేరాడు. రాముడు తాను తిరిగి వస్తున్న విషయాన్ని భరతుడికి హనుమ ద్వారా కబురంపాడు.పుష్పక విమానంలో నందిగ్రామం చేరుకున్న సీతారామలక్ష్మణులకు,భరతాదులుస్వాగతం చెప్పారు.సీతారాములు తల్లులకూ, వశిష్ఠుడికి నమస్కరించాడు.భరతుణ్ణి రాముడి దగ్గరకు తీసుకున్నాడు.శ్రీరామ పట్టాభిషేకం మహా వైభవంగా జరిగింది.రాముడు లక్ష్మణుడిని యువరాజుగా ఉండమన్నాడు. లక్ష్మణుడు అంగీకరించలేదు.

www.careerindia.com

భరతుణ్ణి యువరాజుగా చేశాడు.రాముడు ప్రజలను కన్నబిడ్డలవలె చూసాడు.ప్రజలుధర్మబద్ధంగా నడుచుకున్నారు. రాముడు 11 వేల సంవత్సరాలు పాలించాడు. ప్రజలకు ఈతి బాధలు లేవు. అందుకే 'రామరాజ్యం' అనేమాట ప్రసిద్ధం అయ్యింది.

****

www.careerindia.com